నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
మంగళవారం | అక్టోబర్ 15, 2024 | www.navatelangana.com

18న పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ(పర్యాటక శాఖ) ఆధ్వర్యంలో మూడు అంశాలపై ఫొటో ఎగ్జిబిషన్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలు, వైల్డ్‌లైఫ్, సంస్కృతి పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ పోటీలు ఈ నెల 18న టిటిడిసిలో ఉంటాయని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే ఔత్సాహికులు, ప్రతి వ్యక్తి ప్రదర్శించే 2 ఫోటోలు(8/12సైజు)కు మించకుండా, ఫొటో వెనక పేరు ఫోన్ నెంబర్ రాసి ఈ నెల 17లోపు పెన్‌గంగ అతిథి గృహంలో సంప్రదించాలని సూచించారు. వివరాలకు 9440816087 నంబరును సంప్రదించాలని కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన టీఎన్జీవో సంఘం నాయకులు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని సోమవారం క్యాంపు కార్యాలయంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెలమల ప్రభాకర్, కార్యదర్శి కుడాల రవికుమార్, కోశాధికారి భీమ సురేందర్, ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జవాదు హుస్సేన్, జాయింట్ సెక్రెటరీ ఎస్.మోహన్‌రెడ్డి, మీరా జగదీశ్వర్, పట్టణ కోశాధికారి శ్రీకాంత్, సురేందర్‌రెడ్డి, సత్యం, డిప్యూటీ తహసీల్దార్ అశోక్, సుధాకర్, ఆశన్న, బి.శ్రీనివాస్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బి. రవి, డి.లక్ష్మణ్, ఎం.శ్రీనివాస్, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.



కంది వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దసరా ఉత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్‌ను, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డిని పిలవలేదని ఆందోళన చెందుతూ శ్రీనివాస్‌రెడ్డి అనవసరంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు అస్తక్ సుభాష్ అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికలో మున్సిపల్ చైర్మన్ పేరు ఉందని, కంది శ్రీనివాస్‌రెడ్డి పేరు లేకపోవడంతో చాలా బాధపడుతున్నారని స్పష్టంగా కనబడుతుందన్నారు. హిందూ ఉత్సవ సమితి సభ్యులు ఎందుకు పిలువలేదో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. అమెరికా నుంచి దొంగ పైసలు తెచ్చి దొంగ రాజకీయాలు చేయవద్దని కందిని హెచ్చరించారు. మున్నూరు కాపులపై ఎన్నడూ లేని ప్రేమ ఇప్పుడే పుట్టిందా అని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకురాలిపై ఏ పదజాలాలు వాడావో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని, కంది శ్రీనివాస్‌రెడ్డిని పాతాళంలో తొక్కడం ఖాయమన్నారు. సమావేశంలో దళిత మోర్చా నాయకులు ధరంపాల్, గోవర్ధన్, నాందేవ్, మహేందర్, అశోక్, సునీల్, పొచ్చన్న, అడెల్లు, విజయ్, కిషోర్ ఉన్నారు.

బీసీ స్టడీ సర్కిల్ నుండి 51మందికి ఉద్యోగాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ బీసీ స్టడీ సర్కిల్ ద్వారా టీచర్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ పొంది మొత్తం 51 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కె. రాజలింగు, స్టడీ సర్కిల్ డైరెక్టర్ జి.ప్రవీణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో 34 మంది ఎస్జీటిలుగా, 17 మంది స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగాలను సాధించినట్లు పేర్కొన్నారు. నిపుణులైన అధ్యాపక బృందం ద్వారా ప్రతిరోజు వారాంతపు పరీక్షలతో ఈ ఫలితాలను సాధించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అభ్యర్థులకు ఉదయం 6 గంటల నుండి రాత్రి 9వరకు లైబ్రరీ స్టడీ హాల్ సౌకర్యాన్ని కల్పించామని పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు కలెక్టర్, అధ్యాపక బృందం తరపున అభినందనలు తెలియజేసినట్లు పేర్కొన్నారు.

ఎస్సీ స్టడీ సర్కిల్ నుండి 26 మందికి..

డీఎస్సీ ఫలితాలలో ఆదిలాబాద్ ఎస్సీ స్టడీ సర్కిల్ నుండి 26 మంది ఎంపికైనట్లు ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో స్కూల్ అసిస్టెంట్‌గా 9 మంది, సెకండరి గ్రేట్ టీచర్‌గా 17 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ విజయానికి తమకు అన్ని రకాలుగా సహకరిస్తున్న ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి సునీతకుమారి, జిల్లా కలెక్టర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల 2 ఎకరాల ప్రభుత్వం భూమి కేటాయించబడిందని పేర్కొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి




నవతెలంగాణ-నిర్మల్ రూరల్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంఎస్ఎంఈ వారి ఆధ్వర్యంలో రుణ వితరణ కార్యక్రమాన్ని సోమవారం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సీ, ఎస్టీ, మహిళా లబ్ధిదారులకు ముద్ర, స్టాండప్ ఇండియా పథకాలలో భాగంగా లబ్ధిదారులకు 12 ఆటోలు, మూడు కార్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్‌గోపాల్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నరసింహారెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్‌గౌడ్, ఎంఎస్ఎంఈ చీఫ్ అశోక్, లబ్ధిదారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

ఖాదీ మేళాను ప్రారంభించిన జీఎం

నవతెలంగాణ-నస్పూర్



నస్పూర్ కాలనీలోని మనోరంజన్ సముదాయంలో వావిలాల ఖాదీ గ్రామోఉద్యోగ్ మేళాను ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి, సేవ అధ్యక్షురాలు రాధాకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులకు డిస్కౌంట్లలో ఖాదీ వస్త్రాలు శ్రీరాంపూర్ ఏరియాలో అందుబాటులోకి తేవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. సింగరేణి ఉద్యోగులు క్రెడిట్ పద్ధతిలో కూడా తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డీజీఎం(పర్సనల్) పి.అరవిందరావు, సీనియర్ పీఓ కాంతారావు పాల్గొన్నారు.

రాజేశ్వర్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

గుండె నొప్పితో బాధపడుతూ మృతి చెందిన తంతోలి గ్రామానికి చెందిన ఏడుమేకల చిన్న రాజేశ్వర్ కటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాజిద్‌ఖాన్ సోమవారం పరామర్శించారు. ఆయన వెంట అక్తర్, మునీర్, షేక్ రిజ్వాన్, జాకీర్, చోటు ఉన్నారు.



కుల గణనకు రెడీ..!



- త్వరలోనే మార్గదర్శకాలు జారీకి ప్రభుత్వం సన్నద్ధం
- రెండు నెలల్లో తేలనున్న కులాల జనాభా వివరాలు
- వచ్చే ఏడాది ఆరంభంలోనే పంచాయతీ ఎన్నికలు
- ఆసక్తిగా ఎదురుచూస్తున్న అనేక మంది ఆశావహులు

ప్రభుత్వం కుల గణన చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే బీసీ కుల గణన చేపడుతామని స్పష్టం చేసిన ప్రభుత్వం ఇందుకు సంబంధించి జారీ చేసే మార్గదర్శకాలను సిద్ధం చేస్తోంది. తాజాగా ప్రభుత్వం చేపట్టనున్న కుల గణనతో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల జనాభా వివరాలు వెల్లడికానున్నాయి. దీంతో వీటి ఆధారంగా ప్రభుత్వ ప్రయోజిత పథకాలను అమలు చేసేందుకు మరింత వెసులుబాటు ఉంటుందని భావిస్తోంది. కుల గణన చేపట్టాలని బీసీ సంఘాల నుంచి అనేక డిమాండ్లు వినిపించడంతో ప్రభుత్వం ఇందుకు మొగ్గుచూపింది. ఇప్పటికే ఆదేశాలు జారీ చేయగా.. వీటికి సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. రెండు నెలల్లో ఈ సర్వే పూర్తికానుండటంతో వచ్చే ఏడాది ఆరంభంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలుస్తోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో కుల గణనకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ ప్రక్రియ చేపట్టే విధానంపై ఉన్నత స్థాయిలో కసరత్తు ప్రారంభించింది. ఇంటింటికి వెళ్లి ఈ కుల గణనను రెండు నెలల్లో పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేయడంతో అతి త్వరలోనే అధికారిక మార్గదర్శకాలు జారీ కానున్నాయి. ప్రణాళికశాఖకు ఈ బాధ్యత అప్పగించగా.. ఈ వారంలోనే సామాజిక సర్వే ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ నెలలో మొదలుకానున్న ఈ సర్వే దాదాపు డిసెంబర్ చివరి వారంలోగా పూర్తికానుంది. దీంతో ఆయా కులాల లెక్కలు వెల్లడికానున్నాయి. బీసీ కుల గణన చేపట్టాలని ఆ తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం కులగణన చేపడుతామని ఎన్నికల సందర్భంగా హామీనిచ్చింది. ఇటీవల ప్రభుత్వ పెద్దలు సైతం కుల గణన చేపడుతామని స్పష్టం చేయడంతో ప్రస్తుతం అంతటా ఇదే చర్చ జరుగుతోంది. వీటి ఆధారంగా ప్రభుత్వం ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు ఆస్కారం ఉంటుందని తెలుస్తోంది.

పల్లెల్లో వాడీవేడి చర్చ..!

ప్రభుత్వం కుల గణన చేపట్టాలని నిర్ణయించడంతో అప్పుడే పల్లెల్లో వాడీవేడి చర్చలు ప్రారంభమయ్యాయి. తాజా సర్వేతో రాష్ట్రంలో ఆయా కులాల జనాభా స్పష్టంగా తెలిసే అవకాశం ఉంటుంది. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ జనాభా లెక్కల ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థలకు పదేండ్ల పాటు రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికలు నిర్వహించింది. ఇది వరకు ఐదేండ్లు పూర్తికాగా.. మరో ఐదేండ్లు అవే రిజర్వేషన్లు వర్తిస్తాయని స్పష్టం చేసింది. కానీ తాజాగా ప్రభుత్వం కుల గణన చేపడుతుండటంతో జనాభా లెక్కల్లో అప్పటికీ..ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉంటుందని భావిస్తున్నారు. దీంతో రానున్న ఎన్నికలకు మళ్లీ కొత్తగా రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం ఉందని అనేక మంది భావిస్తున్నారు. ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనేక మంది ఆశావహులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అందరి దృష్టి రిజర్వేషన్లపై ఉండటంతో తాజాగా చేపట్టనున్న కుల గణన ప్రక్రియకు అత్యంత ప్రాముఖ్యత ఏర్పడింది.

సమగ్ర కుటుంబ ప్రకారం జిల్లాల్లో కులాల వారీగా జనాభా వివరాలు					
జిల్లా	ఎస్సీ	ఎస్టీ	బీసీ	మైనార్టీ	ఇతరులు
ఆదిలాబాద్	112912	250461	270258	108281	110352
నిర్మల్	121522	99831	422029	118776	107733
కుమురంభీం	86829	159817	235205	49304	57728
మంచిర్యాల	213652	75526	447559	83400	55949

వచ్చే ఏడాదే ఎన్నికలు..?

పల్లెల్లో పంచాయతీ పాలకవర్గాలు ముగిసి ఇప్పటికి దాదాపు 9నెలలు కావస్తోంది. ప్రభుత్వం ఇదివరకే ఎన్నికలు నిర్వహించాలని భావించినా వివిధ కారణాలతో జాప్యం జరుగుతూ వచ్చింది. 2019 జనవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించగా.. ఈ ఏడాది ఫిబ్రవరితో పాలకవర్గాల గడువు ముగిసింది. పాలకవర్గాలు లేకపోవడంతో పల్లెల్లో పాలన సైతం కుంటుపడుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజాగా ప్రభుత్వం కుల గణన చేపడుతుండటంతో ఈ ప్రక్రియ డిసెంబర్‌లో పూర్తికానుంది. దీంతో 2025 జనవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే కాలయాపన జరిగిన దృష్ట్యా కుల గణన ముగిసిన వెంటనే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనుంది. దీంతో వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఎన్నికల హడావుడి కనిపించనుంది.



స్కాలర్‌షిప్ బకాయిలు విడుదలయ్యే వరకు

కళాశాలల నిరవధిక బంద్ పాటించాలి

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్



పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదలయ్యే వరకూ కళాశాలల నిరవధిక బంద్ పాటించాలని నిర్ణయించామని టీపీడీపీఎంఏ జిల్లా అధ్యక్షుడు జి.నరేష్‌గౌడ్ తెలిపారు. సోమవారం జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య సర్వసభ్య సమావేశం స్థానిక వశిష్ట డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి కాలేజీలకు రావాల్సిన స్కాలర్షిప్‌లు పెండింగ్‌లో ఉండడతో కాలేజీల నిర్వహణ, అధ్యాపకులకు జీతభత్యాలు, భవనాలకు అద్దె, కరెంటు బిల్లులు చెల్లించలేక ఆర్థిక భారంతో సతమవుతమవుతున్నామని తెలిపారు. బకాయిలు చెల్లించాలని యాజమాన్య సంఘాలు రెండు సంవత్సరాల నుండి అనేక సార్లు మంత్రులను, సంబంధిత అధికారులను, జిల్లా కలెక్టర్లను కలిసి వినతి పత్రాలు ఇచ్చామన్నారు. కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లభించినందున విధిలేని పరిస్థితులలో యాజమాన్య సంఘాలు కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చాయని తెలిపారు. కళాశాలల ఆర్థిక సంక్షోభాన్ని అర్థం చేసుకొని పోషకులు, విద్యార్థులు, ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో సంఘ నాయకులు వెంకటొరెడ్డి, సాయిలు, అఖిలేష్ సింగ్, విఠల్‌రావు, వెంకటేష్‌గౌడ్, బాలానంద్, రవి, లక్ష్మణ్, సంజీవ్, శ్రీనివాస్, లోహిత్, రాజవర్ధన్, శ్రీధర్ పాల్గొన్నారు.

బేల : మూడు సంవత్సరాల నుండి ఫీజు రీయిబర్స్‌మెంట్ రాకపోవడంతో డిగ్రీ కళాశాలల నిర్వహణ భారంగా మారిందని కీర్తన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వరప్రసాద్ తెలిపారు. టీపీడీపీఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సూర్యనారాయణ ఆదేశాల మేరకు డిగ్రీ కళాశాలను నిరవధిక బంద్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ గెడం ప్రవీణ్, సీనియర్ అధ్యాపకులు పుష్ప, ప్రియాంక, సౌందర్య పాల్గొన్నారు.

భూకబ్జాకు యత్నించిన వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-మంచిర్యాల



జిల్లా కేంద్రంలోని భూమిని కబ్జా చేసేందుకు యత్నించి అడ్డు వచ్చిన వ్యక్తిపై దాడికి పాల్పడ్డ కుంట శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఏసీపీ ప్రకాష్ తెలిపారు. సోమవారం వివరాలను మీడియాకు వెల్లడించారు. సెప్టెంబర్ 10న కనుకుల గ్రామం సుల్తానాబాద్‌కు చెందిన పోతిరెడ్డి సుధాకర్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుదారుడితో పాటు కోమటి సత్తయ్య, సోంశెట్టి సంపత్ కలిసి పదేండ్ల క్రితం గర్మిళ్ల శివారులోని సర్వే నెంబర్ 180/1లో చెరో వెయ్యి గజాల చొప్పున స్థలం కొనుగోలు చేశారు. గత నెల కుంట శ్రీనివాస్ సిమెంట్ ప్లేట్‌లను ధ్వంసం చేసి ముగ్గురి స్థలాన్ని ఆక్రమించుకునే యత్నం చేశాడు. దీంతో ఆయనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో శ్రీనివాస్‌పై 3 కేసులు నమోదు చేశారు. అయినా తన పద్ధతి మార్చుకోకుండా వారం క్రితం సుధాకర్‌రెడ్డిని హత్య చేసేందుకు యత్నించాడు. పారిపోతున్న శ్రీనివాస్‌ను అమరావది శివారులోని ఓపెన్ కాస్ట్ ఏరియాలో పోలీసులు పట్టుకున్నారు. 2013 గర్మిళ్ల శివారులో ఎకరం భూమి కొనుగోలు చేసిన శ్రీనివాస్ ప్రస్తుతం భూమి విలువ పెరగడంతో పక్కనే ఉన్న సుధాకర్‌రెడ్డి, అతని అనుచరుల స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించినట్టు అంగీకరించాడు. శ్రీనివాస్ గట్టు వామన్‌రావు దంపతులను హత్య చేసిన ఘటనలో ఏవన్‌గా నిందితునిగా ఉన్నాడు. ఇప్పటి వరకు 5 కేసులు నమోదయ్యాయి. అతని వద్ద నుండి ఒక పెద్ద తల్వార్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచారు. సమావేశంలో ఏసీపీతో పాటు పట్టణ సీఐ బన్సీలాల్, ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.



పెసా గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

కాసిపేట : పెసా గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సేన ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజావాణిలో కలెక్టర్ కుమార్ దీపక్‌తో పాటు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవోగా సఫ్దర్ అలీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మడావి వెంకటేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్ ప్రాంత పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు విషయంలో పెసా చట్టం నిబంధనలు పాటించకుండా జారీ చేసిన జీవో 33ను ఏజెన్సీ ప్రాంతంలో నిలిపేయాలన్నారు. నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక పెసా గ్రామ సభల ద్వారా జరిగే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా 68వ ధమ్మచక్ర పరివర్తన్ దివస్

నార్నూర్ : 68వ ధమ్మచక్ర పరివర్తన్ దివస్‌ను అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్, అసోసియేషన్ సభ్యులు భగవాన్ బుద్ధ, అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ముందుగా జెండాను ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి దీక్ష భూమి వరకు మహోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు లోఖండే కేశవ్‌రావ్, దుర్గే కాంతారావ్, దేవ్‌రావ్, కర్మన్‌కార్ బ్రిజలాల్, బాలాజీ కాంబ్లే, విజయ్, చంద్రశేఖర్, చరణ్‌దాస్, దుర్గే కేశవ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Notice is hereby given to the General Public at large that my client namely Sri Gedam Shalik Rao S/o Gadam Mahadu, Occ; Govt. Teacher R/o. H.No. 1-15, Shekuguda (Kohinoor) Village, Mandal: Sirpur (U), Dist: Adilabad has lost his Original Rectification Deed Doc. No.619/2006 dated 03.03.2006 pertaining to his House bearing MPL Door No.4-4-24/2/307/5/7/Z/45/2 in Sy.No.45/2 measuring 2000 Sfts = 222.2 Sq.yards with Built up area RCC roof 645.25 Sfts situated at Ward No.4, Block No.4, LBS Nagar Revenue Village Savargaon, Municipality, Mandal & Dist. Adilabad, which is a Link Document to his Sale Deed Doc. No.2916/2015 though which he has purchased the said Property from Sri Kotnak Kosha Rao, while he was proceeding on a Motor Cycle, near Collector Chowk, Adilabad and inspite of his search it was not traced-out.

My client has lodged a complaint with PS Adilabad II Town for tracing out the same but it was not be traced out and the Police have issued a Certificate on 08-10-2024 through mee seva that "On receipt of the Complaint efforts were made to trace out the missing Certificates, but could not be traced". Hence the Notice is given to General Public at large that if anyone has found the said document, they may contact the undersigned within (7) days of the date of publication of this Notice and handover the same. If the document is not tracedout and if no such information is received within (7) days then the document will be treated as lost and non recoverable and if any claim or objection received thereafter on that document will be not considered.

Hence this Notice.

Adilabad
Dt. 13.10.2024


Sd/-
(Gedam Shalik Rao)

Sd/-
NAJEEB AHMED
B.A.LL.B
ADVOCATE
H.No. 1-4-213, Shantinagar
Adilabad, Cell No: 8555059220.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
మంగళవారం | అక్టోబర్ 15, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శిగా బండి దత్తాత్రి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



సీపీఐ(ఎం) పట్టణ మహాసభలను ఆదివారం సుందరయ్య భవనంలో నిర్వహించారు. ఈ మహాసభల్లో 15 మందితో నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. కాగా నూతన పట్టణ కార్యదర్శిగా బండి దత్తాత్రిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)ని పున: ప్రారంభించాలని, ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విమానాశ్రయం నిర్మాణం చేపట్టాలని టెక్స్‌టైల్స్ పరిశ్రమ ఏర్పాటు చేయాలనీ, జిల్లాకు సెంట్రల్ యూనివర్సిటీ మంజూరు చేయాలని పలు తీర్మాణాలు చేసినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ తీర్మానాల అమలుకోసం పోరాటం చేస్తామని దత్తాత్రి స్పష్టం చేశారు.

చిన్ననాటి మిత్రురాలికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-బోథ్



మండలంలోని సొనాల గ్రామానికి చెందిన రమాదేవి కూతురు ఇటీవల అనారోగ్యం బారిన పడి చెందింది. అప్పు చేసి మరి వైద్యం చేయించిన పాప చనిపోయింది. కాగా సోమవారం తమ మిత్రురాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా విషయాన్ని తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు 2000-2001 జెడ్పీఎస్ఎస్ సొనాలలో తమతో పాటు చదువుకున్న పదోతరగతి బ్యాచ్ మిత్రులు మేమున్నామని తమ వంతుకు ఆర్థిక సాయంగా రూ.36వేలు అందజేశారు. కార్యక్రమంలో తోటి మిత్రులు పాల్గొన్నారు.

సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభం




నవతెలంగాణ-ఇంద్రవెల్లి

స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో సోయా కొనుగోలు కేంద్రాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా మార్కెట్ యార్డులో అమ్ముకోవాలన్నారు. ప్రభుత్వం పీఏసీఎస్ ద్వారా క్వింటాల్ సోయా రూ.4,892 మద్దత్తు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తమ వెంట పట్టా పాస్‌బుక్‌తో పాటు బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డును తమ వెంట తీసుకొని రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మారుతి డోంగ్రే, సీఈఓ ధరమ్ సింగ్, మార్కెట్ కమిటీ సెక్రటరీ దేవన్న, నాయకులు ముఖాడే ఉత్తం, సోమూరే నాగోరావ్, తులసీరాం, పద్వాల్ గోపాల్ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవీకి మోక్షమెప్పుడో..?

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



ఏజెన్సీలోని ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవీకి మోక్షమెప్పుడు కలుగుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవీని భర్తీ చేయగా, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రభుత్వం అధికారంలో వచ్చి తొమ్మిది నెలలు పూర్తి కావస్తోంది. అనేక నామినేటెడ్ పదవులను భర్తీ చేసిన, మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవులను సైతం భర్తీ చేయాలని మండల వాసులు కోరుతున్నారు. ఈ మార్కెట్ కమిటీ పరిధిలో నార్నూర్, గాదిగూడ మండలాలు వస్తాయి. ఏడాదికి రూ.1 కోటిపై ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మార్కెట్‌పై పాలకులు దృష్టి సారించాలంటున్నారు. ప్రస్తుతం సోయా సీజన్ ప్రారంభమైంది. ఇంకో వారం రోజులకు పత్తి సీజన్ సైతం ఆరంభమవుతోంది. మరి ఇక్కడి మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవీని ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. చైర్మెన్ పదవికి నలుగురు అభ్యర్థులు ఆశావాహులు బరిలో ఉన్నారు. వీరిలో ఇద్దరు అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ ఉన్నట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఈ పదవిని అంద్ ఆదివాసీ సామాజిక వర్గంతో పాటు గోండు ఆదివాసీ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ పడుతున్నట్టు తెలుస్తోంది. దీంతో మార్కెట్ కమిటీ పదవీ భర్తీపై ఖానాపూర్ ఎమ్మెల్యేకు తలనొప్పిగా మారింది. ఏ వర్గానికి చెందిన అభ్యర్థి అయిన సీజన్ ప్రారంభమైనందున తొందరలోనే ఈ పదవిని భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. పార్టీ అధిష్టానం ఈ పదవిని ఎవరికి కట్ట బెడతారో వేచి చూడాల్సిందే.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-లోకేశ్వరం

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక అన్నారు. సోమవారం మండలంలోని రాజుర గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఖరీఫ్‌లో రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ గంగాధర్, వీడీసీ చైర్మెన్ ప్రవీణ్, మాజీ సర్పంచ్ ముత్తగౌడ్, పోతన్న, రైతులు చిన్నయ్య, భోజన్న పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



నవతెలంగాణ-ఇచ్చోడ

ఆవులు, గేదెలు, ఎడ్లలలో సోకే వ్యాధులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్య అధికారి గోవింద్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పశు దవాఖాన కార్యాలయంలో విలేకరులతో డాక్టర్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ పశువులలో గాలికుంటు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత నివారణ టీకాలు వేయనున్నట్టు తెలిపారు. పశువుల యజమానులు అందుబాటులో ఉండి ప్రతి ఆవుకు, గేదె, ఎడ్లకు ఉచిత గాలికుంటు టీకాలను తప్పకుండ వేయించాలని కోరారు. ఈ నెల 15నుంచి అక్టోబర్17 వరకు ఉచిత నివారణ టీకాల కార్యక్రమం కొనసాగుతోందని అన్నారు.

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను ఆమె స్వీకరించారు. ఉట్నూర్ మండలం బోయవాడ గ్రామానికి చెందిన అనసూయ తనకి ఉద్యోగం ఇప్పించాలని, గాదిగూడ మండలం దర్మగూడ గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామానికి పాఠశాల భవనం, వ్యవసాయ మోటార్ మంజూరు చేయాలని కోరారు. ఇచ్చోడ మండలం ఇచ్చోడ గ్రామానికి చెందిన అర్చన తనకు కంప్యూటర్ ఉద్యోగం ఇప్పించమని కోరారు. పింఛన్, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పీఓ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్తగా నియామకమైన ఎస్టీటీ అభ్యర్థులకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రజావాణిలో ఏపీఓ వసంత్‌రావు, ఏడీఎంహెచ్ఓ, ఈఈ భీంరావ్, కుడిమేత మనోహర్, ఏఓ దామోదర్, పీహెచ్ఓ సందీప్ కుమార్, ఏపీఓ (పీవీటీజీ) జెడీఎం నాగభూషణం, పేసా కోఆర్డినేటర్ వసంతరావు, డీపీఓ ప్రవీణ్, మేనేజర్ లింగు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అండగా రైతు బీమా



నవతెలంగాణ-కుభీర్

రైతులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం రూ.5లక్షల రైతు బీమా పథకం ప్రవేశపెట్టిందని మాజీ ఎంపీటీసీ సభ్యుడు కానోబా అన్నారు. సోమవారం మండలంలోని పార్డి(బి) గ్రామానికి చెందిన సునుగూరు పోశెట్టి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి రూ.5లక్షల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ఏదైనా కారణాల వల్ల మరణిస్తే వారికి రూ.5లక్షలు వారి అవసరాలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పోతన్న, ప్రవీణ్, బిజ్జమ్ సంతోష్, గోవర్ధన్, అనిల్, మడి రవి ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

నవతెలంగాణ-ముధోల్



రైతులు సోయ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మండలంలోని బొరేగాం గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వంర్యంలో సోయా కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కోనుగోలు కేంద్రంలో సోయా విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. ముధోల్ మండలంలో 15 వేల ఎకరాల్లో పంటను సాగు చేశారని తెలిపారు. మార్కెట్‌లో ధర లేకపోవడంతోనే ఇటీవల వ్యవసాయ శాఖమంత్రిని కలిసి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు. సోయా క్వింటాలుకు రూ.4,892 మద్దతు ధర ఉందని, 12 శాతం తేమతో తమ పంటను తీసుకువచ్చి విక్రయించాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం ఎకరానికి కేవలం 6క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేయడంతో ఇబ్బందులు ఎదురు అవుతాయని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎకరానికి 10 క్వింటాళ్ల కొనుగోలు చేసే విధంగా చూస్తానని ఎమ్మెల్యే బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ గంగాచరణ్, మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వెంకటేష్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ సాయిరాం, సీఈఓ సాయరెడ్డి, నాయకులు నర్సాగౌడ్, మోహన్‌రెడ్డి, ముత్యంరెడ్డి, దత్తాద్రి, లక్ష్మణ్, కిష్టయ్య, తులసిబాయి, రైతులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు, గోదాముకు స్థలం కేటాయించాలి



నవతెలంగాణ-ముధోల్

ముధోల్ రైతులకి కొనుగోలు కేంద్రం ఏర్పాటు, గోదాం సమస్యల శాశ్వత పరిష్కారానికి స్థలం కేటాయించాలని ముధోల్ రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీకాంత్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ సహకార సంఘానికి స్థల కేటాయింపు ద్వారా గోదాం కట్టుటకు మార్గం సుగమమై మేలు జరుగుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలో అత్యధిక సోయ సాగుభూమి ముధోల్ కేంద్ర పరిసరాల్లో ఉన్నాయని వారు తెలిపారు. అలాగే ముధోల్, తానూర్, బాసర, లోకేశ్వరం నాలుగు మండలాలకు భౌగోళికంగా ముధోల్ కేంద్ర బిందువుగా ఉందన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అఫ్రోజ్‌ఖాన్, గ్రామ సంఘం అధ్యక్షులు గుంజాల నారాయణ, క్యాషియర్ సాయినాథ్ మేత్రి, మాజీ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, రైతులు జాదవ్ సాయినాథ్ పాటిల్, బొడ్డోల్ల శివాజీ, గుడ్డోల్ల దేవేందర్, గోపి, రాజేష్ జాదవ్, పోతన్న, శంకర్ పాల్గొన్నారు.

'వర్గీకరణపై విరుద్ధ వ్యాఖ్యలు సరికాదు'

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ పట్ల ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి విరుద్ధ వ్యాఖ్యలు సరికాదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మాలల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే ఎస్సీ వర్గీకరణపై విషం కక్కారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పును సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ఎస్సీ వర్గీకరణ స్వాగతించిన తీర్పుకు ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీలకు విరుద్ధంగా వ్యాఖ్యలు చేశారన్నారు. మాలలు ఒత్తిడికి తలొగ్గి తన సీఎం పదవి పోతుందని భయంతో వర్గీకరణ పట్ల నిర్లక్ష్యం చేస్తూ కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్న రేవంత్‌రెడ్డి వైఖరి నిరసిస్తూ ఈనెల 16న నిజామాబాద్ జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సులో మంద కృష్ణ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారన్నారు. సీఎంకు ఎస్సీ వర్గీకరణ మీద చిత్తశుద్ధి ఉంటే తక్షణమే తన అధికార పార్టీలో ఉన్న వివేక వెంకటస్వామిని తక్షణమే పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బేడ బుడగ జంగాల జిల్లా ప్రతినిధి గంగన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాపెల్లి నవీన్, ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇండ్ల ఎల్లన్న, సుద్దాల గంగన్న, కల్లేపల్లి రాజు, తరుడి శంకర్, కంబ్లె శ్రీనివాస్, రేంజర్ల రాజు పాల్గొన్నారు.

పాతికేండ్ల తర్వాత ఒకచోట చేరి సందడి చేసి

- గోపాలకృష్ణ విద్యామందిర్ విద్యార్థుల అ'పూర్వ'సమ్మేళనం
- గురువులకు ఘన సన్మానం
- దేశ, విదేశాల నుంచి వచ్చి వేదికపై కలిసి
- జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ.. సెల్ఫీలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పాతికేండ్ల కిందట బడిలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాతికేండ్ల తర్వాత మళ్లీ ఒక వేదిక ద్వారా కలిశారు. పట్టణంలోని గోపాలకృష్ణ విద్యామందిర్‌లో చదువుకున్న 1998-1999 బ్యాచ్‌కు సంబంధించిన విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని సోమవారం సెంట్రల్ గార్డెన్‌లో నిర్వహించారు. పదో తరగతి పూర్తయ్యాక ఎవరిదారిలో వారు వెళ్లారు. కొందరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొందరు వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 25 ఏండ్ల తర్వాత మళ్లీ కలుసుకున్నారు. ఒకరు ఢిల్లీ నుంచి రాగా, విదేశాలైన దుబాయ్, కెనడా నుంచి ఇద్దరు వచ్చారు. మరికొందరు ఉమ్మడి రాష్ట్రం నుంచి వచ్చారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి చిలిపి, అల్లరిచేష్టలు, మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. బాల్యమే బాగుండూ అంటూ చర్చించుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన అంజలి, లలిత, శివన్న, రఘురాం, మాధురి, తదితరులను గుంటూరు నుంచి వచ్చిన ప్రిన్సిపాల్ రామారావును శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను బహుకరించారు. నాడు చెప్పిన చదువులతోనే తాము ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. ఒకే చెంతకు చేరి చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వీరందరిని ఒక చెంత చేర్చేందుకు నెలలుగా కొందరు పూర్వ విద్యార్థులు ఎంతగానో కృషి చేశారు. ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ మళ్లీ కలుద్దాం అంటూ సెల్ఫీలు ఫోటోలు తీసుకుంటూ రోజంతా సందడిగా గడిపారు. మళ్లీ ఇలాంటి రోజు రావాలని కోరుకుంటూ పలువురు భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జ్ఞానేశ్వరచారి, రంజిష్, చందు, శ్రీనివాస్, సంతోష్, జగదీష్, సతీష్, గీత, రమ, జ్యోతి, వాణి పూర్వవిద్యార్థులు ఉన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని గుంజాల గ్రామపంచాయతీ పరిధిలోని గుంజాల, సోంజిగూడ గ్రామాల్లో సోమవారం హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్, ఎంఎల్‌హెచ్‌పీ హిమబిందూ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 12 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచిత మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో అంగన్‌వాడీ టీచర్ శీలా, లక్ష్మి, రేఖా, ఆశా కార్యకర్తలు సత్యశిలా, నాగుబాయి ఉన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-ఉట్నూర్

అధిక వర్షాలతో పంట నష్టం జరిగిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని రైతు సునీల్ అన్నారు. సోమవారం మండలంలోని శ్యాంపూర్ గ్రామానికి చెందిన రైతుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. వర్షాల వలన పంట నష్టపోయిన 10 మంది రైతులకు మాత్రమే పంట నష్టపరహారం వచ్చిందని, మాకు కూడా పంట నష్టం జరిగిందని, మా భూములకు సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యాంపూర్ గ్రామంలో 10 మందికే పంట నష్టం ఇచ్చారని, మా భూములు సర్వే చేసి, పంట నష్ట పరిహారం ఇవ్వాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఇంద్రవెల్లి వెళుతూ రాస్తారోకో చేస్తున్న రైతుల దగ్గరికి వెళ్లి విషయం అడిగి తెలుసుకున్నారు. వర్షాల వలన పంట నష్టపోయిన రైతుల లిస్ట్ తయారు చేసి నాకు ఇవ్వాలని రైతులను కోరారు. వెంటనే రైతులు తమ రాస్తారోకోను విరమించుకున్నారు. ఈ రాస్తా రోకోలో రైతులు పాల్గొన్నారు.

కుమురంభీం వర్ధంతిని విజయవంతం చేయాలి

- ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు

నవతెలంగాణ-నార్నూర్

ఈనెల 17న జోడేఘాట్‌లో నిర్వహించే కుమురంభీం 84వ వర్ధంతిని విజయవంతం చేయాలని, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు పెందోర్ దాదిరావ్ పిలుపునిచ్చారు. సోమవారం గాదిగూడ మండలంలోని లోకారి(కె)లో అమరవీరుల స్థూపం వద్ద ప్రత్యేక పూజలు చేసి, నివాళు లర్పించారు. అనంతరం 17న ఛలో జోడేఘాట్ కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో గాదిగూడ మండల నాయకులు, ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి పెందోర్ సంతోష్, పెందోర్ మధు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు మడావి నటరాజ్, వెడ్మ జ్యోతిరాం, జుగ్నక మోతిరాం, మెస్రం సంతోష్, ఆత్రం విజయ్, సోయం మాణిక్ రావ్, మెస్రం లచ్చు ఉన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్



ఇంటి స్థలాలకు విద్యుత్ సౌకర్యంతో పాటు విద్యవైద్యం అందించాలని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ అన్నారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో పీఓ ఖుష్బు గుప్తాని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మావల మండల కేంద్రంలోని బట్టి సవర్గాం శివారులోని సర్వేనెంబర్ 72లో ఆదివాసులు నివాసం ఉంటున్న కుమురంభీం కాలనీ ఆదివాసులకు ఇంటి స్థలాలకు పట్టాలు, నీళ్లు, కరెంటు, విద్య, వైద్యం, రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. కాంగ్రెస్ బడా నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మకై కోట్ల రూపాయలు ఒప్పందం చేసి, ఆదివాసులకు ఆ భూమి చెందకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సీఎం, డిప్యూటీ సీఎం, శిశుసంక్షేమ శాఖ మంత్రి స్పందించి కుమురంభీం కాలనీలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని నివసిస్తున్న ఆదివాసులకు మౌళిక సౌకర్యాలు కల్పించాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెందూర్ పుష్పారాణి, ఆడ హనుమంతరావు, ఉట్నూర్ మండలాధ్యక్షులు పెందూర్ మూర్తి, ప్రధాన కార్యదర్శి పెందూర్ మోతిరామ్, ప్రచార కార్యదర్శి పెందూర్ జనార్ధన్, ఉట్నూర్ మండల తోడసం ప్రకాష్, మావల ఉపాధ్యక్షులు సోయం తులసి రామ్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

జిల్లాలో చేపట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు అన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రాంచంద్రరావు, క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 20 లక్షలకు పైగా సభ్యత్వ నమోదు జరిగిందని, 50 లక్షల టార్గెట్‌ను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజుకుమార్‌రెడ్డి, రావుల రాంనాథ్, సత్య నారాయణగౌడ్, అయ్యన్నగారి భూమయ్య, మేడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్‌రెడ్డి, వడ్డే రాజేందర్‌రెడ్డి, సాదం అరవింద్, అర్జున్, సాగర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
మంగళవారం | అక్టోబర్ 15, 2024 | www.navatelangana.com

రహదారుల మరమ్మత్తులకు భూమి పూజ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



గత నెలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ కమ్మర్‌గాం గ్రామాన్ని సందర్శించగా గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ఆయన ఎమ్మెల్సీ నిధుల నుండి రూ.10 లక్షలను కమ్మర్‌గాం గ్రామం నుండి బెజ్జూర్ మండలంలోని ఏటిగూడ గ్రామం వరకు, పెంచికల్‌పేట్ మండల కేంద్రం నుండి నందిగాం గ్రామం వరకు రోడ్డుకు మరమ్మత్తు పనులను కేటాయించారు. కాగా సోమవారం ఆ పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరుచేసినట్టు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాచకొండ కృష్ణ, శంకర్‌గౌడ్, సముద్రాల రాజన్న, ఇలియాస్, మాజీ సర్పంచ్ మధునయ్య, బాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఎమ్మెల్యే కోవలక్ష్మికి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జబరి రవీందర్ మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలపడంతో పాటు సంతోషలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ నారా ఆశన్న, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, మాజీ వార్డు సభ్యులు ప్రవీణ్, మల్లేష్, రోజా రాజు, నాయకులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో క్రియాశీలకంగా వ్యవహరించాలి

- ఆదిలాబాద్ ఎంపీ నగేష్



నవతెలంగాణ-బెజ్జూర్

బీజేపీ సభ్యత్వ నమోదులో క్రియాశీలకంగా కార్యకర్తలు వ్యవహరించాలని ఆదిలాబాద్ ఎంపీ నగేష్ అన్నారు. సోమవారం పెంచికలపేట, బెజ్జూరు మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త నడుం బిగించాలని సచించారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. సిర్పూర్ నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని ఎలాంటి గొడవలు లేకుండా పాలన సాగుతుందన్నారు. రోడ్ల సమస్యలు తీరుస్తామని, అటవీ అనుమతులు త్వరలో వస్తాయన్నారు. అటవీ భూమి హక్కులు రానివారికి హక్కు పత్రాలు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ కార్యకర్తలు సైనికుల పనిచేస్తూ సభ్యత్వ నమోదులో వేగవంతం చేయాలని కోరారు. ఇందిరమ్మ కమిటీలను దసరా రోజు కమిటీలు ఏర్పాటు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ నాయకులు అంతా అసంతృప్తితో ఉన్నారని, వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల దృష్టి మళ్లించడానికి కాలయాపన కోసమే ఇందిరమ్మ కమిటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అందరికీ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బెజ్జూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ భవనం కోసం నిధులు, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని పాత్రికేయులు కోరారు. మండల కేంద్రానికి వచ్చిన ఎంపీ,ఎమ్మెల్యేలను ఆదివాసీ సంఘాల నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని యోగేశ్వర హోటల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీలు అరిగేలా నాగేశ్వరరావు, పాల్వాయి సుధాకర్ రావు, మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, పార్టీల అధ్యక్షులు జే మధుకర్, బాలకృష్ణ, నాయకులు సామల తిరుపతి, తేలిబాపు, రాజారామ్, తదితరులు పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



డీఎస్సీ నియామకాల్లో 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఈడబ్లుఎస్ రద్దుచేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ డిమాండ్ చేశారు. సోమవారం ఫిర్యాదులు విభాగంలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ ద్వారా బీసీలు ఎంతో మంది ఉద్యోగ నియామకాలకు దూరం కావాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. తక్షణమే ఉద్యోగ నియామకాల్లో 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని, జనాభాలో 62 శాతం ఉన్న బీసీలకు 29శాతం రిజర్వేషన్లు, 6.2 శాతం ఉన్న ఓసీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికే విద్యా, ఉద్యోగాలలో వెనుకబడిన బీసీలకు రిజర్వేషన్లతో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న ఎక్కువ మార్కులు సంపాదించిన తాజా డీఎస్సీ నియామకాలలో బీసీలకు ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు లభించకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ అధ్యక్షులు పిప్రే సాయి, బీసీ యువజన సంఘం నాయకులు బొట్టుపల్లి ప్రశాంత్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలల బంద్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రయివేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఇచ్చిన పిలుపుమేరకు జిల్లాలో డిగ్రీ కళాశాలలు బంద్ పాటించాయి. ఈ సందర్భంగా కళాశాలల సంఘం నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి స్కాలర్‌షిప్ పెండింగ్‌లో ఉండడంతో కళాశాలలు కొనసాగించడం ఇబ్బందిగా మారిందన్నారు. ప్రభుత్వాలపై నమ్మకంతో కళాశాలలు కొనసాగిస్తున్న బకాయిల విడుదలపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి స్పందన వచ్చేవరకు బంద్ కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కౌటాల

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రవిందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం సబ్ స్టేషన్‌లో బూస్టర్ పీటీఆర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనికి గాను ఉదయం 10.00 గంటల నుండి సాయత్రం 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. కౌటాల, తలోడి, చీపురుదుబ్బ, బోధన్‌పల్లి, ముత్యంపేట్, గుండాయిపేట్, గుడ్లబోరి, వీర్దండి, మొగడ్ దగడ్ గ్రామాలు, చింతలమానేపల్లి మండలంలోని చింతలమానెపల్లి, రవీంద్ర నగర్, బాబా సాగర్, రన్‌వెల్లి, బాలాజీ అంకోడ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నేడు డీఎస్సీ అభ్యర్థులకు కౌన్సెలింగ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో డీఎస్సీ-2024లో ఎంపికై నియామక ఉత్తర్వులందుకున్న అభ్యర్థులకు ఈ నెల 15న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు డీఈఓ యాదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియామక ఉత్తర్వులు అందుకున్న అభ్యర్థులు నియామక ఉత్తర్వు, 2 ఫోటోలు, ర్యాంక్ కార్డుతో సకాలంలో తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. కౌన్సెలింగ్ అనంతరం పాఠశాలల కేటాయింపు ఉంటుందన్నారు.

బీసీ కులగణన జీఓ హర్షణీయం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బీసీ కులగణనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 18 విడుదల చేయడం హర్షనీయమని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరిన వెంటనే 48 గంటల్లోపు ముఖ్యమంత్రి జీఓ జారీ చేయడం, ఇదే వేగంతో కులగణన పూర్తి చేయాలని కోరారు.

కరెంట్ కోసం రోడ్డెక్కిన మిర్చి రైతులు

- 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి
- సబ్‌స్టేషన్ ముట్టడించి నిరసన



రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతున్న మిర్చి రైతులు

నవతెలంగాణ-కౌటాల

ఆరుగాలం కష్టపడి పండించే మిర్చి పంటకు నీళ్ల, విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయని మండలంలోని తాటిపెల్లి మిర్చి రైతులు సోమవారం ప్రధాన రహదారిపై బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీగా విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించి 24 గంటల కరెంటు ఇవ్వాలని నినాదించారు. ఈ సందర్భంగా తాటిపెల్లి మాజీ ఎంపీటీసీ రోహిణి ఆనంద్ రావు మాట్లాడుతూ విద్యుత్ అధికారి ఎన్నిసార్లు ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని మండిపడ్డారు. లిఫ్ట్ చేస్తే మా సమస్యలను ఆయనకు చెప్పగా చేస్తామని చెప్పి అలానే వదిలిపెట్టాడని ఆరోపించారు. 15 రోజుల నుండి ఇదే తంతు కొనసాగుతుందని మా పంటలు ఎండిపోయిన తర్వాత కరెంటు ఇచ్చిన కూడా లాభం లేదన్నారు. గత ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇచ్చేదని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 6 గంటలకు అందులో ఒక గంట కూడా ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.లక్షల ఖర్చుపెట్టి మిర్చి పంట పెట్టుకొని ఎండిపోయినట్లయితే రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందన్నారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వదిలి 24 గంటల కరెంటు ఇవ్వాలని పేర్కొన్నారు. సబ్ స్టేషన్‌లో బూస్టర్ పగిలిపోయి రెండు సంవత్సరాలు అవుతున్న దానిని ఇప్పటివరకు మరమ్మత్తులు చేయలేదని ఆరోపించారు. అదేవిధంగా సమస్యలతో మోటార్లు నడవడం లేదని అన్నారు. ఒక్కొక్క రైతు 5 ఎకరాలకు పైగా మిర్చి పంట వేశారని విద్యుత్ సరఫరా 24 గంటలు లేకుంటే ఆత్మహత్యలే శరణ్యమన్నారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించి రైతులకు మేలు చేయాలని కోరారు. లేని పక్షంలో రోడ్డుపైకి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై శ్రద్ధ చూపాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు శ్రద్ధ చూపాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవహని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

సోమవారం వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని

సిర్పూర్-టి మండలం పారిగాం గ్రామానికి చెందిన ఆనందరావు తాను రోడ్డు గ్రావెలింగ్, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేశానని సంబంధిత బిల్లులు ఇప్పించాలని కోరారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన రాహుల్ కుమార్ తాను టి-హబ్‌లో ఫార్మసిస్టు పని చేసిన కాలానికి వేతనం ఇప్పించాలని కోరారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన బోర్లకుంట రాయమల్లు డీఎస్సీలో ర్యాంకు వచ్చి ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిన ఉద్యోగం రాలేదని, తనకు న్యాయం చేయాలని కోరారు. రెబ్బెన మండల కేంద్రానికి చెందిన కృష్ణచంద్ అగర్వాల్ తనకు గంగాపూర్ గ్రామ శివారులో పట్టాభూమి విక్రయించగా మిగిలిన భూమికి హద్దులు నిర్ధారించి ఇవ్వాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన జాడి కార్తి కిరణ్ డీఎస్సీ-2024లో ర్యాంకు వచ్చినా ఉద్యోగం రాకపోవడానికి గల కారణాలు తెలియజేయాలని కోరారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ జిల్లాలో ఐటీఐ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ పట్టణం పోచమ్మ బస్తీకి చెందిన సమ్ము పారిజాతం తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీలు సమర్పించారు.

అవినీతిపై ఫిర్యాదు చేసినందుకే దాడి

- ఎస్పీకి ఫిర్యాదు చేసిన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్



ఫిర్యాదు అనంతరం మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

నవతెలంగాణ-రెబ్బెన

గోలేటి గ్రామపంచాయతీపై జరిగిన అవినీతిపై కలెక్టర్‌కు మాజీ సర్పంచ్‌పై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ఫిర్యాదు చేయడంతో సర్పంచ్ భర్త, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్ రెడ్డి అతని అనుచరులతో కలిసి దాడి చేశారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్ ఆరోపించారు. ఈ విషయమై ఎస్పీ డీవీ శ్రీనివాస్‌కు బాధితుడితో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోలేటిలో మరుగుదొడ్ల నిర్మాణాల్లో అవినీతి, అక్రమాలపై గతంలో ఫిర్యాదు చేశారన్నారు. స్పందించిన కలెక్టర్ డీపీఓ ద్వారా విచారణ చేపట్టడంతో దీనికి కారణమైన బోగే ఉపేందర్‌పై కక్ష తీర్చుకోవాలని ఆదివారం రాత్రి మాజీ సర్పంచ్ పోటు సుమలత భర్త శ్రీధర్ రెడ్డి కారు(నెంబర్ ఏపీ 09బీయూ0096)లో ఆయన ఇంటికి వచ్చి దాడి చేశారన్నారు. ఇలాంటి దాడులకు భయపడే ప్రసక్తి లేదని, సంఘం తరపున అవినీతికి పాల్పడుతున్న వారిపై ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. కాగా తనకు మాజీ సర్పంచ్ భర్తతో ప్రాణహాని, భవిష్యత్తులో తనకు ఏమి జరిగినా పూర్తి బాధ్యత పోటు శ్రీధర్ రెడ్డి, అతని అనుచరులు పంబాల శ్రీనివాస్, పరికిపండ్ల సత్యనారాయణలేనని తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్, చిరణజీవి, మోహన్ బాబు ఉన్నారు.

ఐక్యతకు మారుపేరు దహెగాం ప్రెస్‌క్లబ్

- ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

నవతెలంగాణ-దహెగాం

ఐక్యతకు పేరు దయాగాం ప్రెస్ క్లబ్ సభ్యులని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గత సంవత్సరం నిర్మించిన ప్రెస్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్‌బాబుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల దహెగాం మండలంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చేపట్టడం హర్షించనీయమన్నారు. జిల్లాలోని ఎక్కడ లేని విధంగ జర్నలిస్టుల సమస్యలపై అందరూ ఐక్యంగా ఉండి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంతో పాటు అంబేద్కర్ జ్ఞాన బండాగారాన్ని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమన్నారు. కత్తి మీద సాము లాంటి జర్నలిజంలో పనిచేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపట్టటం అభినందనీయమన్నారు. జర్నలిస్టులకు రైల్వే పాస్ రాయితీలపై పార్లమెంటులో ప్రస్తావించి సమస్య పరిష్కారం కృషి చేస్తానన్నారు. అలాగే జర్నలిస్టుల ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. సిర్పూర్ నియోజకవర్గానికి దహెగాం జర్నలిస్టులు ఆదర్శప్రాయులని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇతరత్రా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ భవనంపై ఆడిటోరియం నిర్మాణానికి సైతం తమ వంతు సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ తరపున కృషి చేస్తామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మారుమూల మండలంలో ప్రెస్ క్లబ్ నిర్మాణం చేపట్టడం లైబ్రరీ ఏర్పాటు చేయడం దానితోపాటే సామాజిక కార్యకలాపాలు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన మనోధైర్య ట్రస్టుకు రూ 50 వేలను ప్రెస్ క్లబ్ తరపున ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. అంతకు ముందు వార్షికోత్సవం సందర్భంగా కేక్‌కట్ చేసి తినిపించి తొలి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపుతూ ఇలానే ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సురేందర్‌రావు, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్, జర్నలిస్టు సంఘం నాయకులు ప్రకాష్ గౌడ్, రాజశేఖర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మానేటి రామ్మోహన్, ఆయా శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ నగేష్, పక్కన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

అంబేద్కర్ స్ఫూర్తితో మాదిగలు ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ అన్నారు. మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన పలువురు ప్రభుత్వ ప్రయివేటు ఉద్యోగాలు సంపాదించగా వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పెట్టిన భిక్షతో రిజర్వేషన్ల ద్వారా అనేక మంది యువత ఉద్యోగాలు సంపాదిస్తున్నారన్నారు. పేదరికంలో ఉంటూ కూడా ఉద్యోగాలు సంపాదించిన సంతోషించదగ్గ విషయమన్నారు. ఆయన స్ఫూర్తితో భవిష్యత్తులో మరింతమంది ఉద్యోగాలు సంపాదిస్తూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు రేగుంట యశోద, పోల్కర్ సుజాత, రామచందర్, రాజేందర్, రాము, రాజేశ్వర్, కిషన్, మల్లయ్య, జీవిత, సుశీల, పుష్పలత, తార, నాగరాజు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆత్మకురి చిరంజీవి డిమాండ్ చేశారు. సోమవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో 78 వివిధ క్యాడర్లలో సుమారు 17641 మంది ఉన్నారన్నారు. వీరికి బేసిక్ పే, క్యాడర్ ఫిక్సేషన్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డ్స్, బీమా ఇవ్వాలన్నారు. మహిళా ఉద్యోగినిలకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలవుతున్న ఇంత వరకు ఉద్యోగులపై ధ్యాసే లేదన్నారు. ఈ నెల 15లోపు 7 నెలల పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో 16న మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాందాస్, గణేష్, శ్రేష్మ పాల్గొన్నారు.

ఆదివాసుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆదివాసుల లభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణక్క అన్నారు. ఈనెల 17న జోడేఘాట్‌లో నిర్వహించే కుమురం భీమ్ వర్ధంతి పోస్టర్లను ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాట యోధుడు కుమురం భీమ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఆదివాసులు పెద్ద ఎత్తున హాజరై వర్ధంతి వేడుకలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భీం ఉత్సవ కమిటీ చైర్మన్ పెందూర్ రాజేశ్వర్, కమిటీ సభ్యులు పెందూర్ లచ్చు, టెకం గంగారాం, ఆత్రం లింగు, ఆత్రం విశ్వశ్వర్, కుమురం లక్కే రావ్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మోతిలాల్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు ఆయన పార్థివ దేహనికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన వెంట నాయకులు బలరాం నాయక్, గోపాల్ నాయక్, ఇందులాల్, శివ, జయరాజ్ పాల్గొన్నారు.

27న పట్టణ పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవికి ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల నియమావళి జారీ చేస్తున్నట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల ఆంజనేయులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 17, 18 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ, 27న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు చెన్నూరి ప్రకాష్ 9866408676, అనుమాండ్ల రవిందర్ 9491558632, భోగ మధూకర్ 7386577620 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
మంగళవారం | అక్టోబర్ 15, 2024 | www.navatelangana.com

రూ.పది నాణేలపై వ్యాపారులకు అవగాహన

నవతెలంగాణ-లక్సెట్టిపేట



పట్టణంలోని వ్యాపారస్తులకు రూ.పది నాణేలు వాడకంపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దౌడేపల్లి బ్రాంచ్ లక్సెట్టిపేట బ్రాంచ్ మేనేజర్ బిస్వనాథ్ భోయ్, బ్రాంచ్ హెడ్ శ్యాంసుందర్ పట్టణంలోని వివిధ షాపులను సందర్శించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు రూ.10 నాణేలు చట్టబద్ధమైనవని, టెండర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే పలు దుకాణాల్లో రూ.10 నాణేలను పంపిణీ చేశారు. ప్రజలకు కూడా దీనిపై అవగాహన కల్పించి దీనిని సద్వినియోగం చేసుకునేటట్లు కృషి చేయాలని కోరారు.

అంబేద్కర్ భవనం స్థలాన్ని కాపాడండి

నవతెలంగాణ-తాండూర్



అంబేద్కర్ భవన నిర్మాణ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కొత్త అంబేద్కర్ భావన నిర్మాణ స్థలంలో ఇసుక కంకర బిజినెస్ చేస్తున్నవ్యాపారులపైన చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్మాణ స్థలంలో ఉన్న ఇసుక కంకరను వెంటనే తొలగించాలని అన్నారు. సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు కుంభాల రాజేష్, ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య, ఉపాధ్యక్షుడు కుష్ణపల్లి రాజలింగు, కార్యదర్శి గొడిసెల చంద్రమౌళి, ప్రచార కార్యదర్శులు గోగర్ల శేఖర్, జంజర్ల రవిరాజ్ పాల్గొన్నారు.

దుర్గాదేవి ఊరేగింపులో అపశృతి

- బొలెరో వాహనం ఢీకొని యువకుడి మృతి

నవతెలంగాణ-మంచిర్యాల



మంచిర్యాల జిల్లా కేంద్రంలో దుర్గ మాత అమ్మవారి ఊరేగింపు క్రమంలో అపశృతి చోటుచేసుకుంది. బొలెరో వాహనం ఢీకొని రెడ్డి కాలనీకి చెందిన గోమాస నందు(16) మృతి చెందాడు. పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం పక్క నుండి శోభాయాత్ర వెళ్లే క్రమంలో ప్రసాదాలను పంచేందుకు కిరాయికి తెచ్చుకున్న బొలెరో వాహనం ఒక్కసారిగా ముందుకు రావడంతో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన నందు ను మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడంతో పరీక్షించిన వైద్యులు అత్యవసర చికిత్స కొరకు కరీంనగర్ వెళ్లాలని తెలపడంతో కరీంనగర్‌కు వెళ్లే మార్గం మధ్యలో నందు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్న తనం లోనే తండ్రిని కోల్పోయిన నందుకు తల్లి ముగ్గురు అక్కలు ఉన్నారు. మృతుడు నస్పూర్‌లోని సింగరేణి పాలిటెక్నిక్ కళశాలలో డిప్లమా చదువుతున్నాడు. అవగాహన లేని వ్యక్తి వాహనాన్ని నడపడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. మృతుడి సోదరి నవీన రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ సనత్‌రెడ్డి తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్


నవతెలంగాణ-నస్పూర్



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు సీవీ బాలముంశీ, కౌశిచ్ సునీల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్‌తో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, వయోజన విద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని, 250 మంది జనాభా కన్నా అధికంగా ఉన్న వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి అనుసంధానమయ్యే బీటీ రోడ్లు, మరమ్మత్తు వివరాలతో నిబంధనలకు లోబడి నివేదిక అందించాలని తెలిపారు. పెన్షన్, భూగర్భ జల, వంతెనలు, సెగ్రిగేషన్ షెడ్లతో పాటు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఇతర ప్రజా ప్రయోజనకర పనులను వేగవంతం చేయాలని తెలిపారు. సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు ఈ నెల 15 నుండి 19వ తేదీ వరకు జిల్లాలోని 4 మండలాలలో ఎంపిక చేసిన 10 గ్రామపంచాయతీలలో పర్యటిస్తారని, గ్రామాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తారని తెలిపారు. ఈ నెల 15వ తేదీన జైపూర్ మండలంలో బెజ్జాల, గంగిపల్లి, 16వ తేదీన హాజీపూర్ మండలం వేంపల్లి, పెద్దపేట, 17వ తేదీన జైపూర్ మండలం టేకుమట్ల, హాజీపూర్ మండలం బుద్దిపల్లి, 18న దండేపల్లి మండలం కన్నెపల్లి, ధర్మారావుపేట, 19న చెన్నూర్ మండలం లింగంపల్లి, నారాయణపూర్ గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని, ఆయా గ్రామాలలో కొనసాగుతున్న పనుల వివరాలను వేరువేరుగా నివేదికలు రూపొందించి అందించాలని, మానిటర్స్ సభ్యులు ఆయా తేదీలలో గ్రామాలలోని ప్రజలను కలిసి అభివృద్ధి పనుల వివరాలు తెలుసుకుంటారని తెలిపారు.

పురుగులమందు తాగి ఆత్మహత్య

నవతెలంగాణ-లక్సెట్టిపేట



పట్టణంలోని బోయవాడకు చెందిన దూసముడి చిన్న రాజయ్య(69) అనారోగ్యంతో పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ పి సతీష్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం.. మృతునికి గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఆపరేషన్ చేయించుకుని మందులు వాడుతున్నాడు. ఒకవైపు అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో తన భార్య వయస్సు పైబడి అవగుణంలో పది సార్లు చెప్పిందే చెప్పడం, చేసిన పనే చేయడంతో చాలా ఇబ్బంది పడుతూ రెండు సమస్యలు మనసులో పెట్టుకొని బాధపడుతూ మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. మృతుని కొడుకు సత్యనారాయణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎంఈఓగా ఉద్యోగోన్నతి పొందిన రాముకు సన్మానం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్ గ్రామ పంచాయతీలోని మహిళ భవన్‌లో రాయి సెంటర్, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో కన్నెపల్లి ఎంఈఓగా ఉద్యోగోన్నతి పొందిన సెడ్మకి రాముకు సన్మానం చేశారు. శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ దేవాపూర్ మారుమూల గ్రామంలో నిరుపేద ఆదివాసీ కుటుంబంలో పుట్టి చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొని చదివి ఉపాధ్యాయునిగా ఉద్యోగం చేస్తూ ఉన్నత చదువులు చదివి కన్నెపెల్లి మండలంలో జన్కాపూర్ హెచ్ఎంగా, మండల విద్యాధికారిగా ఉద్యోగోన్నతి పొందడం మండల వాసులకు గర్వకారణమని కొనియాడారు. ఆదివాసీ యువత చదువుపై దృష్టి సారించి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమములో రాయ్ సెంటర్ ఉప సర్మేడి కుమ్ర జనార్ధన్, ఆదివాసీ నాయక పోడు సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, తుడుం దెబ్బ మండల ఉపాధ్యక్షులు సిడం శంకర్, నాయకులు సిడం రాందాస్, కనక గోవర్ధన్, మడావి ధర్మారావు, కుమురం జగ్గయ్య రావు, కుర్సింగ మహేశ్వర్ పాల్గొన్నారు.

ప్రయివేటుకు దీటుగా సింగరేణి ఆస్పత్రులు



నవతెలంగాణ-నస్పూర్

ప్రయివేట్ ఆస్పత్రులకు దీటుగా సింగరేణి ఆస్పత్రులు ఉన్నాయని శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి అన్నారు. సోమవారం ఆర్కే-8 డిస్పెన్సరీలో నూతన కారు షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో, మౌలిక సదుపాయాల కల్పనలో ముందు ఉంటుందని, డిస్పెన్సరీలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలను సంస్థ సమకూరుస్తుందని అన్నారు. అందులో భాగంగా నూతన ఆంబులెన్స్ షెడ్డును ప్రారంభించుకోవడం అభినందించదగిన విషయమని తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు కావలసిన అన్ని వైద్య సదుపాయాలను శ్రీరాంపూర్ ఏరియాలోని రెండు డిస్పెన్సరీలో అందించడం జరుగుతుందని, వీటిని ఉద్యోగుల వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజీఎం (పర్సనల్) పి అరవింద రావు, డీవై సీఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు, డాక్టర్లు మురళీధర్, వేద వ్యాస్, లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా కాంగ్రెస్

- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు

నవతెలంగాణ-లక్సెట్టిపేట



పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. లక్సెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఉత్కూరు గ్రామానికి చెందిన అశ్విని ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి ఎల్ఓసీ మంజూరు అయింది. ఈ మేరకు అశ్విని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఎల్ఓసీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా ఎంతోమంది నిరుపేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని నిరుపేదలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-జన్నారం



పోనకల్ గ్రామానికి చెందిన గౌడ కులస్తులు గొల్లపల్లి సుభాష్, వాణిల కూతురైన వైష్ణవి ఎంబీబీఎస్‌లో సీటు సంపాదించినందుకు పోనకల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోనకల్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పోడేటి సతీష్‌గౌడ్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్, జిల్లా నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఓల్లాల నర్సాగౌడ్, ఎరుకల రమేష్‌గౌడ్, గాజుల లింగన్నగౌడ్ పాల్గొన్నారు.

తక్షణమే స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-నస్పూర్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ, పీజీ కళాశాలలా యజమాన్యాలు నిర్వహిస్తున్న బంద్‌కు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. మా ప్రభుత్వంలో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వచ్చిన పథకమని గొప్పలు మాట్లాడే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విడుదల చేయట్లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి అనేక పథకాల ఖర్చు చేస్తున్న విద్యార్థులకు మాత్రం స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకు విడుదల చేయట్లేదని ప్రశ్నించారు. దాదాపు రూ. 8,000 కోట్లకుపైగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మానవ హక్కుల నేతకు అశ్రు నివాళి

నవతెలంగాణ-లక్సెట్టిపేట



మానవ హక్కుల నేత ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాకు తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రద్ధాంజలి, నివాళ్లు అర్పించారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీఎన్ సాయిబాబా గత రెండు దశాబ్దాలలో ఢిల్లీ యూనివర్సిటీలో ఆచార్యులుగా పనిచేస్తూ అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దారు. దేశ ప్రజల హక్కులకు, కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకి దేశంలో ఖనిజ సంపద సహజ వనరులను దారాదత్తం చేయడాన్ని ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేశారని కొనియాడారు. ఆదివాసీల హక్కుల కొరకు, అటవీ సంపదలో వాటా కొరకు వారు పోరాడారని అన్నారు. సుదీర్ఘకాలం పాటు తప్పుడు కేసులు పెట్టి ఎలాంటి వైద్య సదుపాయం లేకుండా బేయిల్ వచ్చినప్పటికీ తప్పుడు ప్రాసిక్యూషన్‌తో మోడీ ప్రభుత్వం జైల్లో బంధించడం వల్ల 90 శాతం అవిటివాడైన సాయిబాబా అవయవాలన్నీ దెబ్బతిన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి మల్ల ప్రకాశం, కొమిరెడ్డి సత్తన్న, నైనాల గోవర్ధన్, దొండ ప్రభాకర్, కళ్యాణం రవి, నాగేష్ పాల్గొన్నారు.

కార్పొరేట్ జీఎం సీపీపీకి సన్మానం



నవతెలంగాణ-నస్పూర్

కార్పొరేట్ జనరల్ మేనేజర్ సీపీపీగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన మనోహర్ శ్రీరాంపూర్ ఏరియాకు మొదటిసారిగా వచ్చిన సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి సోమవారం ఘనంగా సన్మానించారు. అలాగే బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత ఓబి వెలికితీత పలు అంశాలపై ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కార్పొరేట్ జనరల్ మేనేజర్ సీపీపీగా బాధ్యతలు చేపట్టిన మనోహర్ పూర్వ అనుభవంతో సంస్థ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషిస్తారని, వారి దిశ నిర్దేశంలో సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తుందని, బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత ఓబి వెలికితీత పలు అంశాలపై దూరదృష్టితో సంస్థ లక్ష్యాలను సాధిస్తూ, రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత వైపు పయనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్లు టి శ్రీనివాస్, ఏవీరెడ్డి, ఏజెంట్లు గోపాల్ సింగ్, రాముడు, శ్రీధర్, డీజీఎం పర్సనల్ పి అరవింద రావు, ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, పర్చేజ్ ఎస్ఈ చంద్రశేఖర్, ఐకె 1ఏ గని మేనేజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-కాసిపేట

గ్రామంల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబందించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మండలంలోని సోమగూడెం(కె) మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరాం జిల్లా అధ్యక్షుడు సపాట్ శంకర్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని 311 గ్రామపంచాయతీలో పరిశుధ్య పనులు, డీఎంఎఫ్, గ్రామ అభివద్ధి కోసం చేసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. ఇప్పుడున్న గ్రామ సెక్రెటరీలు, ఎంపీఓలు గతంలో చేసిన పెండింగ్‌లో ఉన్న ఎంబీ రికార్డు కాకుండా రూ.5000 లోపల ఉన్న ప్రతి ఒక్క బిల్స్ పరిగణంలో తీసుకొని చెల్లించాలన్నారు. అన్ని పెండింగ్ బిల్లులు చెల్లించి తాజా మాజీ సర్పంచులకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడతానని చెప్పడం జరిగిందని సపాట్ శంకర్ తెలిపారు.

కంప్యూటర్ డీటీపీ కోర్సులు ప్రారంభం



నవతెలంగాణ-మందమర్రి

స్కిల్ డెవలప్ మెంట్ ట్రెనింగ్ సెంటర్‌లో కంప్యూటర్, డీటీపీ కోర్సులను జీఎం దేవేందర్ సోమవారం ప్రారంభించారు. స్కిల్ డెవలప్ మెంట్ ట్రెనింగ్ సెంటర్ మందమర్రిలో నిర్వహించిన కార్యక్రమంలో జీఎం దేవేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రెనింగ్ సెంటర్ అండర్ మందమర్రి ఏరియ, రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రినుయర్షిప్ హైదరాబాద్ చేత కంప్యూటర్, డీటీపీ కోర్సును జీఎం ప్రారంభించారు. జీఎం మాట్లాడుతూ ఈ కోర్సును ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చే దిశగా సింగరేణి కాలరీస్ కార్పొరేట్ సామాజిక బాధ్యతగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం ఈఅండ్ఎం వై వెంకటరమణ, జీఎంవీటీసీ మేనేజర్ శంకర్, జీఎంవీటీసీ అసిస్టెంట్ ట్రెనింగ్ మేనేజర్ అశోక్, కంప్యూటర్ శిక్షకులు బెంజిమెన్ పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారుల గైర్హాజరు

నవతెలంగాణ-తాండూర్



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల వేదిక ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తరచూ గైర్హాజరావడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉండాల్సిన అధికారులు విధి నిర్వహణలకు హాజరు కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి విద్య, ఇంజనీరింగ్ పంచాయతీరాజ్ మిషన్, భగీరథ ఇరిగేషన్, వెటర్నరీ విద్యుత్ అధికారుల హాజరు కాలేదు. వరస ప్రజావాణి కార్యక్రమాలకు గైరాజర్ అయ్యే అధికారులపై ప్రజలు విస్మయం చెందుతున్నారు. తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. అధికారులు ఇంటి వద్ద నుండే విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. అధికారులు సక్రమమైన రీతిలో విధి నిర్వహణకు హాజరయ్యేలా పై అధికారు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఎంపీడీఓ శ్రీనివాస్ ఎన్ఆర్ఈజీఎస్ ఈసి రమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప రాణి హాజరయ్యారు.

పోటీ పరీక్షల్లో సాటిలేని ప్రతిభ

- ముచ్చటగా మూడు ఉద్యోగాలకు ఎంపిక

నవతెలంగాణ-లక్సెట్టిపేట





పోటీ పరీక్షల్లో సాటిలేని ప్రతిభ కనభరుస్తూ అవలీలగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నాడు బేర పృథ్విరాజ్ వర్మ. ఒకటి కాదు ఏకంగా మూడు ఉద్యోగాలు సాధించాడు. మరో తోటి వ్యక్తి కోసం ఉద్యోగం వదిలిపెట్టాడు. దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన పృథ్విరాజ్ వర్మ ఇటీవల అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఉద్యోగం సాధించాడు. కాకీ యునిఫామ్‌పై ఉన్న మక్కువతో పోలీస్, అటవీ, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్‌గా మూడు ఉంద్యోగాలు సాధించాడు. ప్రస్తుతం నిర్మల్ జిల్లా ఉడుంపూర్ రేంజులోని రాంపూర్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగం చేస్తూనే ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నాడు. మధ్యలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన కూడా మరొకరికి స్థానం లభిస్తుందని ఉద్యోగాన్ని వెళ్లకుండా వదిలేశారు. రాష్ట్రస్థాయిలో టీజీఎస్పీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో నాలుగో ర్యాంకు సాధించి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. 2019లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా, 2023లో తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్‌గా ఎంపికయ్యాడు. తన ప్రయాణంలో సహాయ సహకారాలు అందించిన అటవీ శాఖ అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కన్నెపల్లి గ్రామ వాస్తవ్యులైన బేర రాజమౌళి-శ్రావణి దంప తులు లక్సెట్టిపేటలో నివాసం ఉంటున్నారు. ఆ దంపతుల పెద్ద కుమారుడు పృథ్విరాజ్ వర్మ చిన్న కుమారుడు భరద్వాజ్ వర్మలు చిన్న కుమారుడు వర్మ లక్సెట్టిపేటలో పదో తరగతి వరకు, హైదరాబాదులో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేశారు. ఆ తర్వాత ఉస్మానియా యూనివర్సిటీలో 2018లో సివిల్ ఇంజనీర్ కోర్సు, అదే యూనివర్సిటీలో 2020లో ఎంటెక్ పూర్తి చేశారు. తన నిబద్ధత నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ 2022లో భారత ప్రభుత్వం బోర్డర్ రోడ్స్ ఆర్గనైజే షన్‌లో జూనియర్ ఇంజనీర్‌గా సెలెక్ట్ అయ్యాడు. అంతటితో ఆగకుండా గ్రూప్-1 లోనూ మెరిట్ ర్యాంకు సాధించాడు. టీజీఎస్పీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్లకు హాజరుకావాలని కాల్ లెటరు పంపింది. అయితే తాను హాజరు కాకుంటే ఇంకొకరికి ఉద్యోగ అవకాశం లభిస్తుందని భావించి వెళ్లలేదు. దీంతో ఉదార స్వభావంతో అతను ఇంకొకరికి ఉద్యోగం పొందే అవకాశాన్ని కల్పించాడు. ఈ సందర్భంగా భరద్వాజ్ వర్మ మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రూప్-1 మెయిన్స్ ప్రిపేర్ కోసం తన సోదరుని(ఫారెస్ట్ ఆఫీసర్) వద్ద ఉంటున్నానన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, అన్న అండదండలతో రోడ్లు, భవనాల శాఖలో ఎఈఈ ఉద్యోగం వచ్చిందన్నారు. ఈ ఉద్యోగంలో చేరుతానని ఆయన తెలిపారు. ఉన్నత హోదాలో ఉండి పేద ప్రజలకు సేవ చేయడమే ముఖ్య ఉద్దేశమని చెప్పారు.

సమాజ సేవలో మున్నూరు కాపులు భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-దండేపల్లి

మున్నూరు కాపు కులస్తులు, ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని మున్నూరు కాపు విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు బులిసెటి రాజన్న సూచించారు. సోమవారం ఏర్పాటు చేసిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ యువతకు పేద విద్యార్థులకు చేయూతను అందించాలని కోరారు. అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఇటీవల డిగ్రీ లెక్చరర్స్‌గా ఉద్యోగోన్నతి పొందిన మెరుపుటాల తిరుపతి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, జూనియర్ లెక్చరర్ తోట భీమయ్య, తెలుగు ఉపాధ్యాయుడు బక్కశెట్టి వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్ నాసాని రవి, కుంచె గణేష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పోలంపల్లి శ్రీనివాస్, నాయకులు బొలిశెట్టి రాజన్న, అప్పల మనోహర్, కుంచే కిషన్, గుర్రం గంగన్న, గాండ్ల సత్యనారాయణ, కొండు జనార్దన్ పాల్గొన్నారు.



ప్రకటన

అటవీ సంరక్షణ ప్రధానాధికారి (హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్) (PCCF-HoFF) జారీచేయబడిన PCCF-FC3/FC15/14/2023-FCA Section, తేది. 13-10-2024 ఆధారంగా ప్రస్తుతమున్న బుధకాలన్-పొన్నారం మార్గంలో రోడ్డు వెంబడి ఆప్టిక్ ఫైబర్ కేబుల్ వేయుట మంచిర్యాల జిల్లా యొక్క మంచిర్యాల అటవీ డివిజన్లో 0.0807 హెక్టార్ల అటవీ భూమి మళ్లింపు కోసం మెసర్స్ జియో డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున అటవీ సంరక్షణ చట్టం, 1980 క్రింద అటవీ క్లియరెన్స్ ఇవ్వబడినది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
మంగళవారం | అక్టోబర్ 15, 2024 | www.navatelangana.com

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-నస్పూర్



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 18 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో కాలువలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మందమర్రి



మద్యం మత్తులో కాలువలో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం మందమర్రిలో చోటుచేసుకుంది. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. భాగ్యనగర్ కాలనీలోని మురికి కాలువలో పడి మృతి చెందిన మూర్త కుమారస్వామి(53) మృతదేహాన్ని స్థానికులు సోమవారం ఉదయం గుర్తించారు. సీఐ, ఎస్ఐలు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఫుడ్ పాయిజన్‌తో కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ-మంచిర్యాల



మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కటికాల నాగరాజు(53) ఫుడ్ పాయిజన్‌తో ఆదివారం మృతి చెందాడు. శనివారం విధులు నిర్వహించే క్రమంలో మధ్యాహ్న భోజనం అనంతరం ఒంట్లో నలతగా ఉందని మందమర్రిలోని తన ఇంటికి వెళ్ళాడు. వెంటనే కుటుంబ సభ్యులు మంచిర్యాలలోని ఆస్పత్రికి తీసుకురావడంతో పరిస్థితి విషమించిందని అత్యవసర చికిత్స మేరకు హైదరాబాద్‌కు తరలించే క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందాడు. గత 4 సంవత్సరాలుగా మంచిర్యాల ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న నాగరాజుకు భార్య ముగ్గురు కూతుర్లు ఒక కొడుకు ఉన్నాడు.

ఎస్ఎస్ఓగా బాధ్యతలు స్వీకరించిన జక్కారెడ్డి



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పీసీ కార్యాలయంలో సోమవారం నూతన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్‌గా జక్కారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన మురళీమోహన్ బదిలీపై భూపాలపల్లి ఏరియాకు వెళ్లగా శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (టింబర్ యార్డ్)లో విధులు నిర్వహించిన జక్కారెడ్డి ఎస్ఎస్ఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న, వచ్చిన సెక్యూరిటీ ఆఫీసర్లను పర్మనెంట్, ప్రయివేట్ సెక్యూరిటీ గార్డులు ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి మాట్లాడుతూ సింగరేణి ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ గార్డుల పాత్ర కీలకమైనదని, సింగరేణి ఆస్తుల రక్షణే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌లు పోగుల స్వామి, రామిరెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ సిర్ర రాజయ్య, జమ్మేదార్‌లు కనకయ్య, రామ్ చందర్, నాగ మల్లేష్, కళ్యాణ్, గుర్తింపు సంఘం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఫిట్ సెక్రటరీ ఆడెపు మల్లికార్జున్, మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్‌కు కేంద్రం ప్రత్యేక ఆర్డినెన్స్ ఇవ్వాలి

నవతెలంగాణ-జన్నారం

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల కోసం కేంద్రం ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురావాలని బీసీ కులాల ఐక్య ఉద్యమ పోరాటసమితి ఖానాపూర్ నియోజకవర్గ కన్వీనర్ జంగం సంతోష్ అన్నారు. సోమవారం జన్నారంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణలో మొత్తం 17 ఎంపీ స్థానాలు ఉండగా బీజేపీ 8 స్థానాలను బీసీలకు కేటాయించిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం జరిగేలా కేంద్రం ఆర్డినెన్స్ ఇవ్వాలని కొరరు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచే విధంగా సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కోకన్వీనర్‌లు కడార్ల నరసయ్య, మూల భాస్కర్‌గౌడ్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, కోకన్వీనర్ బాలసాని శ్రీనివాస్‌గౌడ్, మంచిర్యాల డివిజన్ మోకుదెబ్బ అధ్యక్షుడు ఒల్లాల నరసగౌడ్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-నస్పూర్

లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నస్పూర్ గ్రామానికి చెందిన మందపల్లి మునీందర్(56) హెయిర్ సెలూన్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి నస్పూర్ గేట్ నుండి ఫ్లడ్ కాలనీ వైపుకు నడుచుకుంటూ జాతీయ రహదారి దాటుతున్నాడు. ఇదే క్రమంలో శ్రీరాంపూర్ కాలనీ నుండి మంచిర్యాల వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సీసీ నస్పూర్ ఎస్సై సుగుణాకర్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు.

నేడు డీఎస్సీ నియామక అభ్యర్థులకు పోస్టింగ్

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలో డీఎస్సీ-2024లో ఎంపికై నియామక ఉత్తర్వులు అందుకున్న అభ్యర్థులకు మంగళవారం పోస్టింగ్ కోసం కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు డీఈఓ ఎస్.యాదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు రావాలన్నారు. నియామక ఉత్తర్వులు అందుకున్న అభ్యర్థులు పాఠశాల పోస్టింగుకు సంబంధించి కౌన్సెలింగ్ ప్రక్రియకు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

ఆదివాసుల అభివృద్ధి కోసమే 5వ షెడ్యూల్

- ఏఎస్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైతం బాలు



నవతెలంగాణ-నార్నూర్

ఆదివాసుల అభివృద్ధి కోసమే 5వ షెడ్యూల్ ఉందని ఆదివాసీ సంక్షేమ పరిషత్(ఏఎస్‌పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైతం బాలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆదివాసీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 5వ షెడ్యూల్‌ను మరిచి ఆదివాసుల హక్కుల సంక్షేమాన్ని పక్కన పెట్టి, జనరల్ పరిపాలనను ఏజెన్సీ ప్రాంతంలో అమలు చేస్తూ వలస వచ్చిన గిరిజనేతరులకు పెద్దపీట వేస్తుందన్నారు. 1/70 చట్టం ప్రకారం గిరిజనేతరులకు ఏజెన్సీ ప్రాంతంలో అడుగు పెట్టడానికి కూడా అవకాశం లేదన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను గిరిజనులకు కాకుండా గిరిజనేతరులకు ఇస్తూ వారికి ఇంటి పట్టాలను కూడా ఇవ్వాలని చూస్తోందని మండిపడ్డారు. గత పాలక ప్రభుత్వం కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లను గిరిజనేతరులకు ఇచ్చి పట్టాలివ్వాలని చూస్తే ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కమిటీ కోర్టు ద్వారా గిరిజనులకు ఇల్లు, ఇంటి పట్టాలు ఇవ్వకూడదని ఆదేశాలు తీసుకువచ్చామన్నారు. కోర్టు ఆదేశాలున్న కానీ నేటి ప్రభుత్వం అలానే చేయాలని చూస్తే కుమురం భీం జిల్లా జైనూర్‌లో ఏమి జరిగిందో ప్రభుత్వానికి రాయకీయ నాయకులకు తెలుసన్నారు. ఆదివాసీ ప్రజలు వారికి ఉన్న చట్టాలు, హక్కులపై పూర్తి అవగాహనతో ఉన్నారన్నారు, ఆదివాసీ ప్రజలకు గిరిజనేతరులకు మధ్య ఎటువంటి అల్లర్లు జరిగిన దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గేడం శ్రీరామ్, ఆదివాసీ ఉద్యోగ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిలకంట్, కూడే కైలాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సెడ్మకి రామారావ్, ఆడ సంతోష్, అర్కా.ఉమేష్, విష్ణు, జైతు, నటరాజ్, మండల నాయకులు అర్కా గోవింద్ రావ్, దేవ్‌రావ్, మేస్రం హీరాలాల్, సీడం నందకుమార్, విలాస్ ఉన్నారు.

రైతు భరోసా కోసం రైతుల ఎదురుచూపు



నవతెలంగాణ-నేరడిగొండ

రైతు భరోసా కోసం రైతులు ఎదురుచూపు చూస్తున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు భరోసా రాక, పంట రుణమాఫీ అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో 2018 డిసెంబర్ నుండి 2023 డిసెంబర్ 9 వరకున్న ప్రతి రైతుకి పట్టా పాస్‌బుక్ ఆధారంగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని హామీఇచ్చారన్నారు. రైతులు తీసుకున్న పంట రుణం మాఫీ అవుతుందని సంతోష పడ్డారని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీఓ నంబర్ 567 ప్రకారంగా ప్రతి రైతుకి రేషన్ కార్డు నిమిత్తం లేకుండానే పట్టా పాస్‌బుక్ ఆధారంగానే రూ.రెండు లక్షల పంట రుణమాఫీ చేస్తామనడం ఒక ఎత్తు అయితే ప్రస్తుతం కొత్త రేషన్ కార్డుల పేరిట పలు గ్రామాలల్లో వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేస్తున్నా సందర్భం కనిపిస్తుందన్నారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు. రైతులకి ఆర్థిక భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతులు బిక్కు, జంగు, గోవర్ధన్, లింగన్న, పరమేశ్వర్ పాల్గొన్నారు.

చెన్నూర్ ఎమ్మెల్యేపై విమర్శలు మానుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మాలల జనాభా తెల్చిన తరువాతే ఎస్సీ వర్గీకరణకు ముందుకెళ్లాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాలల ఆత్మీయ సమ్మేళనంలో చెప్పారని, కానీ దీన్ని ఎమ్మార్పీఎస్ తప్పుగా భావించి ఆరోపణలు చేయడం మానుకోవాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేష్ హితవు పలికారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాలల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన చెన్నూర్ ఎమ్మెల్యే మాలల ఐక్యతకు పిలుపునిచ్చారని తెలిపారు. మాలల జనాభాను తక్కువ చూపకుండ ఖచ్చితమైన జనాభా తేల్చాకే ఎస్సీ వర్గీకరణకు ముందుకెళ్లాలని డిమాండ్ చేశారని తెలిపారు. దీనిపై రద్దంతం చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయన్ను రాజీనామా చేయమనడానికి హక్కు లేదన్నారు. వారి వ్యాఖ్యలు మాల జాతిని కించపరిచినట్టుగా ఉన్నాయని భావిస్తున్నామన్నారు. ప్రభుత్వం కూడా మాలల జనాభా 2024 తాజా లెక్కలు తేల్చాకే శాస్త్రీయంగా, న్యాయబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా వర్గీకరణ చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్, పాశం రాఘవేంద్ర, ఎల్క రాజు, ముచ్చ రఘూ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ఘనంగా బతుకమ్మల నిమజ్జనం

నవతెలంగాణ-తలమడుగు

మండలంలో పది రోజులుగా బతుకమ్మల గద్దెల వద్ద రంగురంగుల పూలు పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ ఆడుతూ సంబరాలు జరిపారు. కాగా సోమవారం చివరి రోజు కావడంతో బతుకమ్మలను గ్రామ సమీపంలో గల వాగులలో నిమజ్జనం చేశారు. డీజేల మధ్య బతుకమ్మ పాటలతో మహిళలు,యువతులు పల్లెటూరి పాటలపై స్టెప్పులు వేస్తు అదరగొట్టారు. మండల కేంద్రంతో పాటు సుంకిడి, కుచలాపూర్, భరంపూర్ గ్రామాల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అమెరికా నుంచి వచ్చి ఆదిలాబాద్‌ను ఆగమాగం చేసిపోతామంటే మున్నూరు కాపు బిడ్డలు ఎవరు చేతులు ముడుచుకొని ఉండరని మున్నూరు కాపు సంఘం నాయకుడు సంతోష్ అన్నారు. కంది నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో జోగు రామన్న మున్సిపల్ చైర్మన్‌పై లేని ప్రేమ ఇప్పుడు ఎందుకు పుట్టుకొచ్చిందన్నారు. గతంలో సభలు, సమావేశాలలో మున్నూరు కాపులను అవమానపరుస్తూ మాట్లాడింది అందరికీ తెలుసన్నారు. హిందూ ఉత్సవ సమితికి ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. విషయాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. మున్సిపల్ చైర్మన్‌ను ఆహ్వానించలేదని ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు. సొంత మీడియా ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మున్నూరు కాపు బిడ్డలు ఎవరు సహించరన్నారు. సమావేశంలో సంఘ నాయకులు రఘుపతి, జోగు రవి, ఆకుల ప్రవీణ్, దయాకర్, కేశవు, సంతోష్, శివ, సాయి, మహేందర్ ఉన్నారు.

ప్రజా సమస్యల కోసమే ప్రజావాణి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ శ్యామలదేవి అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుంచి ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను విన్న అనంతరం వాటిని పరిష్కరించేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలదేవి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చే అర్జీలపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలని తెలిపారు. సమస్యల పరిష్కారంలో తీసుకుంటున్న సమయం, ఏ స్థాయిలో ఉందో ఫిర్యాదుదారుడికి తెలియజేయాలని సూచించారు. అర్జీల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలుంటాయని స్పష్టం చేశారు.



దోస్త్ మేరా దోస్త్

ఆదిలాబాద్ రూరల్ : సహజంగా కుక్కలు ఆవులను చూస్తే వాటిపై దాడికి యత్నిస్తాయి. కానీ ఇక్కడ దానికి భిన్నంగా దోస్త్ మేరా దోస్త్ అంటూ ఓ కుక్క కంకపై ఎక్కి ఆడుకుంటు సరదగా కనిపించింది. సోమవారం సాయంత్రం మావల మండల కేంద్రంలోని బట్టిసావర్గం గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బగూడ కాలనీలో ఈ దృశ్యం కనిపించగా కాలనీ వాసులు ఆసక్తిగా చూశారు.

రక్తదానం అంటే మళ్లీ ప్రాణం పోయడమే..

నవతెలంగాణ-బోథ్

రక్తదానం అంటే మళ్లీ ప్రాణం పోయడమేనని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని కౌఠ(బి) గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో కావేరి బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దానాలలో రక్తదానం గొప్పదని, ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం గొప్ప విషయమన్నారు. రక్తదానం చేయడం అంటే ప్రాణ దానం చేసినట్టేనని, మన రక్తాన్ని ఇంకొకరికి అందిస్తున్నామంటే వారికి ప్రాణం పోసినట్టేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఏఎస్సై ప్రవీణ్, సురేందర్ యాదవ్, గంగాధర్, వెండి సోమేష్, ఈశ్వర్, సదానందం పాల్గొన్నారు.

కడుపునొప్పి భరించలేక యువతి ఆత్మహత్య

ఉట్నూర్ : కడుపునొప్పి భరించలేక యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దుర్గాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం...దుర్గాపూర్‌కు చెందిన తొడసం మంజులత(23) కడుపు నొప్పి భరించలేక పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలి తండ్రి జంగు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఉట్నూర్ : పురుగుమందు తాగి ఆత్మహత్య పాల్పడ్డ యువకుడు రిమ్స్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పెద్ద గంగాపూర్‌కు చెందిన చిలుకల శ్రీనివాస్(30) గత ఐదురోజుల కింద పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై తెలిపారు.

ఫ్లాగ్ డే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఫ్లాగ్ డే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీసు కార్యాలయాలలో ప్రజల సమక్షంలో అమరవీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రజాహిత కార్యక్రమాలకు సంబంధించి వివరాలను విడుదల చేశారు. ఈ ప్రజాహిత కార్యక్రమాలలో ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఫ్లాగ్‌డేను విజయవంతం చేయాలని కోరారు.

21న పోలీసు అమరవీరుల దినోత్సవం

అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల స్తూపం వద్ద జిల్లా ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు కలిసి ఘనంగా నివాళులర్పించే కార్యక్రమం ఉంటుందని తెలిజేశారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు గౌరవంతో ఆహ్వానించి, బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు.

మెగా రక్తదాన శిబిరం

జిల్లా పోలీసుల, ప్రజల సహకారంతో ఈనెల 26న స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో భారీ ఎత్తున మెగా రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు అవగాహన

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు, పాఠశాలల్లో, కళాశాలలో ఆన్‌లైన్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, చేయు విధులు, అత్యవసర పరిస్థితుల్లో చేయాల్సిన అంశాలపై, పోలీసులు చేసిన ప్రతిభ, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆఫ్‌లైన్ ద్వారా ప్రతి పోలీస్ స్టేషన్‌లో మండలాల వారీగా విద్యార్థులను పోలీస్ స్టేషన్‌కు ఆహ్వానించి, పోలీస్ స్టేషన్ నిర్వహణపై అవగాహనను కల్పిస్తామని పేర్కొన్నారు.

అనాథ బాలునికి అండ

నిర్మల్ రూరల్ : చిన్నతనంలోనే అమ్మానాన్నలను కోల్పోయి వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ భిక్షాటన చేస్తున్న వెలుమల కుమార్(8)ను సోన్ మండలం బొప్పారంలో 1098 చైల్డ్ లైన్ సిబ్బంది చేరదీసి సోమవారం బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశపెట్టారు. విచారణ చేపట్టిన బాలల సంక్షేమ సమితి అధ్యక్షులు ఎండి వాయిద్ బాలుడిని అనాథగా గుర్తించి బైంసా పట్టణంలోని శ్రీ వివేకానంద ఆవాసంలో ప్రవేశం కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు శ్రీలత, సైమన్ సుందర్, అనిల్ కుమార్, జిల్లా బాలల సంరక్షణ సమితి సిబ్బంది సగ్గం రాజు, ఓస శ్రీనివాస్, శైలజ, లక్ష్మణ్, మమత, కరుణ, నల్ల గంగాధర్, సుప్రియ, శ్రీదేవి పాల్గొన్నారు.

కార్మికుడి మృతికి సంతాపం

కాసిపేట : మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇంక్లైన్ గనికి చెందిన కార్మికుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. కోల్ కట్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కంశెట్టి కిరణ్ కుమార్ ఆదివారం బెల్లంపల్లి ఫ్లైఓవర్‌పై రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సంతాపం తెలిపారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. సింగరేణి సంస్థ ద్వారా వారికి అంత్యక్రియల ఖర్చు నిమిత్తం కుటుంబానికి రూ.5000 అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, బోనగిరి రవి, శంకర్, బాపు పాల్గొన్నారు.

ఏఎస్పీ మండల అధ్యక్షుడిగా నాందేవ్

ఇంద్రవెల్లి : ఆదివాసీ సంక్షేమ పరిషత్(ఏఎస్పీ) మండల కార్యవర్గం ఎన్నికలు సోమవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైతం బాలు అధ్యక్షతన ఈ ఎన్నిక జరిపారు. మండల అధ్యక్షుడిగా మార్స కోల నాందేవ్, ఉపాధ్యక్షులు వెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మధుకర్, కోశాధికారిగా హీరామన్, సంయుక్త కార్యదర్శులుగా విజయ్, ఇంద్రు, సలహాదారులుగా భీమ్‌రావ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్ల రాష్ట్ర నాయకులు కుడే కైలాస్, ముఖాడే విష్ణు ప్రకటించారు.